BHARATH SAMACHAR DIGITAL

6, డిసెంబర్ 2025, శనివారం

భారత్ సమాచార్

‘విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దు’



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: బొల్లారం మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి శుక్రవారం స్థానిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా సందేశాన్ని అందించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా 12 నుంచి 18 ఏళ్ల వయసున్న విద్యార్థులు మత్తు పదార్థాల వంటి ప్రమాదకరమైన వ్యసనాలు, ప్రేమ పేరుతో పక్కదారి పట్టే తొందరపాటు నిర్ణయాల జోలికి పోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి దురలవాట్లు, నిర్ణయాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల కలలను చిద్రం చేస్తాయన్నారు. మీ తల్లిదండ్రుల ఆశలు నిరాశ చేయకుండా, చదువుపై దృష్టి పెట్టండని ఆయన కోరారు.

© 2025 Bharath Samachar